సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 12 | మే | 2024 | పేజీలు : 10



## వరంగల్ అభివృద్ధి నా బాధ్యత

ఉద్యమాల గడ్డ పోరాటాల ఖిల్లాను అభివృద్ధి చేయడమే నా ధ్యేయం

వరంగల్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య

3లో



# ష్... గప్ చుప్!

ప్రచారం పరి సమాప్తం... సైలెన్స్ పీరియడ్ మొదలు

ఓట్లు ఎటేద్దామంటూ చర్చించుకుంటున్న బంధువులు, స్నేహితులు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 11, మేజర్ న్యూస్: ఎన్నికల పర్వం లో మరో ఘట్టం శనివారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. మోగిన మైకులు మూగపోయాయి. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్లు, ఇంటింటా ప్రచారాలు ముగిసిపోయాయి. మాటల తూటాలు ఆగిపోయాయి. ఇక మిగిలింది ఒక్క రోజే. ఈ ఎన్నికల్ని మూడు ప్రధానపార్టీలు ప్రతిష్టాత్మకంగా, సవాల్‌గా తీసుకున్నాయి. బీజేపి, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ పడుతుండగా పార్టీ అగ్రనేతలు ప్రచారం నిర్వహించారు. ప్రజలకు తమ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలతో ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి యత్నించారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు, వారి కుటుంబ సభ్యులు సైతం ప్రచారంలో పాల్గొన్నారు మిగతా 2లో..

# పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి పాత్రికేయుల సమావేశం

నిర్వహించిన వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

2లో






## అధికారంలోకి వచ్చేది బిజేపియే

మోడీని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారు

అధికార కాంగ్రెస్ పార్టీ వేల కోట్ల డబ్బులు పంచి ఇక్కడ గెలవాలని చూస్తుంది

వరంగల్ ఎంపి బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్

2లో

# పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం




వరంగల్, 11 మే , మేజర్ న్యూస్: పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామనివరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.

శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవీఎం కమిషనింగ్, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పి ఓ, ఓ పి ఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ,సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు.శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు పార్లమెంట్ నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధమని, టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్వర్క్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధమని తెలిపారు. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని కలెక్టర్ వెల్లడించారుఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట పేట అసంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని, ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు పొందాలని, దానిని వినియోగించుకోవాలని సూచిస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, దినికి తోడుగా ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్లలో దివ్యాంగ మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే హోం ఓటింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేసామని పేర్కొన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.28 శాతం ఓటర్స్ స్లిప్స్ అందించామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు. ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పోలీసులు కూడా ఎన్నికల విధులకు రెడీగా ఉన్నారని. పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏఆర్వోలు తమ వద్దకు చేరిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారని చెప్పారు .వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించినవి ఏనుమాముల మార్కెట్ యార్డులో,స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి భూపాలపల్లి, అసెంబ్లీ సెంటిమెంట్లకు సంబంధించినవి ఆయా సెగ్మెంట్ల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ల నుండి, ప్రణాళిక బద్దంగా 12న మధ్యాహ్నం నుండి ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేలా పక్క చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏడు సెగ్మెంట్లలో పోలింగ్ అనంతరం ఏడు సెగ్మెంట్లలోని ఈవీఎంలను ఏనుమాములలో గోడౌన్ లలో భద్రపరచడం జరుగుతుందని, ఈనెల 14వ తేదీన ఉదయం సాధారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్క్రిటిని చేయడం జరుగుతుందని, ఈనెల 14 నుండి గోడౌన్ నెంబర్ 18లో స్ట్రాంగ్ రూమును పోటీలో ఉన్న అభ్యర్థులు పరిశీలించుకోవచ్చని అన్నారు.ఏనుమాముల మార్కెట్ యార్డ్ గోడౌన్ లో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్లమెంట్ నియోజకవర్గంలో ని 7 అసంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు కేంద్రాలను పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించడానికి గల నిబంధనలు, కౌంటింగ్ ఏజెంట్ల నియామక నిబంధనలను,, ఏఆర్ ఓల బాధ్యతలు, మీడియా సెంటర్ ఏర్పాట్లు, సిసి కెమెరాల ఏర్పాటు, ఈవీఎంలను భద్రపరిచే స్ట్రాంగ్ రూం ఏర్పాట్లు , భద్రత చర్యలు, విడియో గ్రఫీ, ఫైర్ సేఫ్టీ చర్యలు, తదితర విషయాల పై కలెక్టర్ వివరించారు.ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇస్తున్నట్లు, కౌంటింగ్ రూమ్, స్ట్రాంగ్ రూముల వద్ద ఎలా ఉండాలి, సీసీ కెమెరాలు ఏర్పాటు, వీడియోగ్రఫీ చేయడం, పటిష్ట భద్రత చర్యలు, తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశామన్నారు.

అనంతరంసిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పోలీసు, కేంద్ర బలగాలు ద్వారా పటిష్ట బందోబస్తు చేస్తున్నట్లు,ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలు మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 8 కోట్ల 99 లక్షల 65 వేల 889 విలువ గల నగదు, బంగారం, మద్యం స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వచ్చే 48 గంటలు గట్టి నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో నిరంతరం సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్రూంలకు చేర్చి భద్రపరచడం తదితర అంశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో బందోబస్త్ ఏర్పాట్లు చేయనున్నట్లువివరించారు. సమావేశంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ష్....గప్ చుప్!

మొదటి పేజీ తరువాయి..

### సైలెన్స్ పీరియడ్ మొదలు....

ప్రచారం ముగిసింది. మైకులు మూగబోయాయి. మే 11 తేది సాయంత్రం 5 గంటల నుండి 13వ తేది సాయంత్రం 5 గంటల వరకు సైలెన్స్ పీరియడ్ ప్రకటించారు. అభ్యంతరకర, రాజకీయ పరమైన , బల్క్, ఎస్ఎంఎస్ల ప్రసారం పై నిషేదం ఉందని అధి కారులు తెలిపారు. ఎన్నికల పోటీలో ఉన్న అభ్య ర్థులు తమ ప్రచారంలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలు ఉల్లంఘించేలాఅభ్యంతరకరమైన ఎస్ఎంఎస్లను పంపరాదని తెలిపారు. అభ్యంతకరమైన ఎస్ఎంఎస్లను పంపినట్లయితే వారి పై విచారణ జరిపి ఐపిసి ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తన నియమావళి 1961 ప్రకారం పంపిన వారి పై చర్యలు తీసుకోవడం తో పాటు ఎస్ఎంఎస్ లు పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసకోవడం జరుగుతుందని అధికారులు చెప్పారు. అయితే తెర వెనుక పంపిణీ లపై ఎన్నికల అధికారులు దృష్టి పెట్టారు. బల్క్ మెసెజ్లు, సోషల్ మీడియాలపై నా నిఘా పెట్టారు.

### ఓట్లే ఎటేద్దామంటూ...

ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్ కు కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో ఓట్లు ఎటేద్దామంటూ తమ బంధువులు, స్నేహితులతో చర్చించుకుంటున్నారు. ప్రస్తుత స్మార్ట్ యుగంలో ప్రతి విషయాన్ని షేర్ చేసుకోవడం సర్వసాధారణం అయింది. ఈ నేపథ్యంలో సాధారణ ఓటర్లు ఏ పార్టీ కి వేయాలనే విషయమై తమ స్నేహితులు, బంధువుల కు సైతం మరి ఫోన్లు చేసి చర్చించుకుంటున్నారు. ఏ అభ్యర్థి అయితే బాగుంటుందనే విషయమై ఎప్పటికప్పుడు చర్చించుకుంటున్నారు. ఒక అభ్యర్థిని ఓడించాలంటే మరో ఇద్దరు ప్రత్యర్థుల్లో ఎవరికి ఓటేస్తే బాగుంటుందనే విషయమై అత్యధికంగా చర్చ జరుగుతుండడం విశేషం.

## అధికారంలోకి వచ్చేది బిజేపియే



హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 11, మేజర్ న్యూస్ : అధికారంలోకి వచ్చేది బి జేపి పార్టీయేనని వరంగల్ ఎంపి బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అన్నారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరూరి రమేష్ మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ వేల కోట్లు డబ్బులు పంచి ఇక్కడ గెలవాలని చూస్తుందని చెప్పారు. వాళ్లు ఇచ్చే డబ్బులు తీసుకోండి ... ఓటు మాత్రం బిజేపికి వేయాలన్నారు. మోడీని చూసి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని పేర్కొన్నారు. నేను గెలిచిన తరువాత మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత నాది అ న్నారు. కాంగ్రెస్ కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హామిలు అన్ని పేరుకే ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఆరూరి రమేష్ వరంగల్ ప్రజలకు అందరికి తెలుసు అని చెప్పారు. 12 కోట్ల మరుగుదొడ్లు కట్టించి మహిళల ఆత్మ గౌరవం కాపాడారని, వరంగల్ రైల్వే స్టేషన్ ను , కాజిపేట జంక్షన్ను అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు కోట్ల మంది పేదవారికి ఇండ్లు కట్టించిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. కమలం పువ్వు గుర్తుకే అని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు.

మే 13 తేదిన ప్రజలు అందరూ కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి తనను భారీ మెజార్టి తో గెలిపించాలని ఆరూరి రమేష్ కోరారు. సమావేశం లో పార్లమెంట్ ప్రభారీ మురళీధర్ గౌడ్, మార్తినేని ధర్మారావు, రావు పద్మ,గంటా రవి కుమార్ , ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

రాయపర్తి మే 11(మేజర్ న్యూస్ సూర్య): వచ్చే వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి కోరారు పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండాపురం గట్టికల్ మైలారం కాట్రపల్లి మహబూబ్నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ప్రచార కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు కడియం కావ్యను గెలిపించుకున్నట్లయితే మన ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి తోడుగా ఎంపీ కూడా తోడుగా ఉంటారని దాని వలన మన నియోజకవర్గాన్ని ఇంకా బాగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు బి ఆర్ ఎస్ బిజెపి లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు గత పది సంవత్సరాలుగా వారు దోచుకున్నారే కానీ అభివృద్ధి చేయలేదన్నారు కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి అని సీఎం రేవంత్ రెడ్డి






ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచేందుకు కృషి చేస్తున్నారన్నారు రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి యొక్క అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం మనందరం చూడాలన్నారు రెండుసార్లు అవకాశం వచ్చిన పార్టీ కోసం పని చేశారు కానీ పదవులు తీసుకోలేదు అన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారన్నారు ఇప్పటికే 6 గ్యారంటీ పథకాల అమలకు కృషి చేశారని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ కూడా రైతులకు ఇచ్చేందుకు ప్రతిపాదనలు చేస్తున్నారన్నారు ఎన్నికలలో పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబాన్ని కంటికి రెప్పల కాపాడుకుంటానన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి నాయకులు హరి ప్రసాద్ రెంటాల గోవర్ధన్ రెడ్డి మాచర్ల ప్రభాకర్ కృష్ణారెడ్డి మురళి పెండ్లి మహేందర్ రెడ్డి సుదర్శన్ రెడ్డి రాపాక సోమయ్య కుందూరు జయపాల్ రెడ్డి రేగు చెట్టు యాకయ్య కాజా మియా మధు వెంకన్న చిట్యాల యాకయ్య కందుకూరు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్

### అబ్ కీ బార్..చార్ సౌ పార్



గీసుగొండ మే11మేజర్ న్యూస్ సూర్య : గీసుగొండ మండలం 16వ డివిజన్ ధర్మారం లోని 165,166,167,168 ,169 బూత్ లలో వరంగల్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు గోదాసి అశ్విన్ కుమార్ మాట్లాడుతూ ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్..

### అబ్ కీ బార్..చార్ సౌ పార్..

నినాదంతో పెద్ద ఎత్తున ర్యాలి చేపట్టినట్లు తెలిపారు.మోడీ పాలన చూసి బీజేపీ కి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ఆరె కుమార్, సుంకరి రాజు, బైకని నాగరాజు, బండారి నాగరాజు, పర్శ నాగరాజు, శక్తికేంద్ర ఇంఛార్జి లు బైకని వెంకటేష్, పోలబోయిన నవీన్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతాల శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి జాలిగపు రాంప్రసాద్, డివిజన్ నాయకులు గోదాసి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కవితమ్మ గెలుపే లక్ష్యంగా ఇంటింట ఎన్నికల ప్రచారం

కేసముద్రం, మే 11, మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ బారాస ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితమ్మ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ ఉపాధ్యక్షులు మిట్టగడుపుల మహేందర్ ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ లోని గిర్ని తండ, కట్టు కాల్వ తండాలలో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ మండల మాజీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, కేసముద్రం స్టేషన్ మాజీ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్ లు హాజరై కారు గుర్తుపై ఓటు వేసి కవితమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీసీనియర్ నాయకులు గుంజపాడుగు కొమ్మాలు, చిట్యాల వీరన్న,మాజీ వార్డు సభ్యులు నరసింగం వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల సుధాకర్,తరాల వెంకన్న, బిర్రు వెంకన్న తో పాటు కేసముద్రం స్టేషన్ మాజీ ఉప సర్పంచ్ ఎండి రఫీ, రాపోలు శ్రీను,గుల్లపల్లి రాజేష్, ఆంగోత్ రమేష్ వంగాల అశోక్, బిచ్చ నాయక్, గొట్టం లక్ష్మణ్, గద్దల యాకస్వామి, దొనపర్తి లలిత,జల్లంపల్లి సుధాకర్, శ్రీకాంత్, గుండె యాకయ్య పలువురు పార్టీ



నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి సిపిఐలోకి భారీ చేరికలు

### పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి

మహబూబాబాద్, టౌన్, మే11, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పార్టీ ఆఫీసులో కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గొండ్ల గొళ్ళ కొమరయ్య తదితరులు శనివారం నాడు సిపిఐ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ సారథి మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పై సిపిఐ ఉద్యమిస్తున్నందున ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ ప్రాంతంలో దొరల గడీలను బద్దలు కొట్టి వేలాదిమందికి భూమి పంచిన చరిత్ర సిపిఐదే అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఐ నాయకులు పై ఎన్ని కేసులు నమోదు చేసిన వాటికి భయపడకుండా నిత్యం పేద ప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందని పిలుపునిచ్చారు మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఈ ప్రాంతంలో ప్రజలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించడంలో సిపిఐ దే కీలక పాత్ర అని పిలుపునిచ్చారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రాంతంలో సిపిఐ గ్రామపంచాయతీ ఎంపీటీసీ లు గా పోటీ చేయబోతుందని అన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో సిపిఐ కేసముద్రం మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, తాళ్ల పూస పెల్లి గ్రామ శాఖ సిపిఐ కార్యదర్శి శీలం రాములు, మండ శ్రీనివాస్, బొలగాని వేణు, సిపిఐ జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు పెరుగు కుమార్, వరిపెల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్ పాల్గొన్నారు.




# బలరాం నాయక్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి

### భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి

### మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు

### టౌన్ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం



కేసముద్రం, మే 11 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కు ఒక్క అవకాశం ఇవ్వండి... భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించండి అని కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం టౌన్ అధ్యక్షుడు రావుల మురళి ఆధ్వర్యంలో కేసముద్రం స్టేషన్ లో విస్తృత ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా హస్తం గుర్తుపై ఓటు వేసి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అల్లం రమ నాగేశ్వరరావు ప్రజలను కోరారు. దీంతోపాటు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ నమూనాను ఓటర్లకు చూపించి,చేతి గుర్తు పై ఓటు ఎలా వేయాలనే విషయమై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పార్టీ సీనియర్ నాయకులు తేరాల వీరభద్రం,బాదావత్ సుమన్, బాదావత్ శంకర్,బానోత్ నరేష్, బానోత్ శ్రీను, ధరంసోత్ సేవల్,ఎండి. ఆయాబ్ ఖన్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్,బాలు,మహమ్మద్ తాజుద్దీన్,తరాల సుధాకర్, మహమ్మద్ నవాజ్ అహ్మద్, వెలిశాల కమల్,అల్లం నిరంజన్, ఎండి అలీం, బోడ విక్కీ, బనిశెట్టి వెంకటేష్, ఆంగోత్ బాల, బానోత్ హనుమ, గుగులోత్ కుమార్,భీమా, దేవ, దాస్యం లక్ష్మణ్, సుమన్, మాద రమేష్,ఆగే చిన్న వెంకన్న,ఆగే శ్రీను,ఎలేంద ర్, బధ్య, మల్లయ్య, బాల్ మోహన్, రామచందర్, రామచంద్ర, భానోత్ వెంకన్న, పరకాల కుమార్, ఉప్పునూతల శీను, పిల్లి రమేష్,ప్రభు, ఎండీ రియాజ్,తోట అఖిల్, ముజ్జూ షేక్, మహేష్, అరుణ్,ఎండీ సమీర్, అజయ్,అభి, చందు,శశి, ఎండీ నూరొద్దిన్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ములుగు జిల్లా పోలీస్ సర్వం సిద్ధం




## ఎలక్షన్ బందోబస్తు బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

### మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ కేంద్రాలలో పటిష్ట భద్రత

### జిల్లా ఎస్పీ డా. శబరిష్

ములుగు, సూర్య ప్రతినిధి మే 11 (మేజర్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం అయ్యారు. ములుగు ఏజెన్సీ ప్రాంతం గతంలో మావోయిస్టులకు గట్టి పట్టున ప్రాంతం కాగా ఈ ఎన్నికల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జిల్లా ఎస్పీ డాక్టర్ అంబరీష్ అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎన్నికలు బహిష్కరించాలంటూ మావోయిస్టులు తెలిపిన నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సోమవారం నాడు జరగనున్నందున  ములుగు జిల్లాకు పెద్ద ఎత్తున హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ, నల్గొండ జిల్లాల నుండి అటవీ శాఖ టిఎస్ఎస్పి బాలగాలను జిల్లా ఎస్పీ రప్పించడం జరిగినది. శనివారం ములుగు కేంద్రంలో ఎన్నికల నియమావళి పట్ల ఎస్పి ఖచ్చితమైన సూచనలు అందించడం జరిగినది. పోలింగ్ లొకేషన్ పోలింగ్ కేంద్రాలలో అవలంభించవలసిన తీరు, ఓటర్ క్యూ లైన్ నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో 100 మీటర్స్ 200 మీటర్స్ పరిధిలో పాటించవలసిన మార్గదర్శకాలను ఎస్పి అందించడం జరిగినది. పోలింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్ లను అనుమతించరాదు, ఈవీఎం లను ధ్వంసం చేయడానికి ఉపయోగించు  కత్తులు రాడ్లు వంటి ఆయుధాలు మంటలు కలిగించు అగ్గిపెట్ట పెట్రోల్ వంటి వస్తువులను అనుమతించరాదు, ఆయుధాలు కలిగిన ప్రభుత్వ అధికారులను సైతం అనుమతించరాదని ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని వృద్ధులకు గుడ్డివారికి సహకారంగా ఉండాలని



తెలియచేసారు. పోలింగ్ లొకేషన్ లోకి వాహనాలకు అనుమతి లేదని పార్టీ జెండాలు కానీ గుర్తులు కానీ కేంద్రంలోనికి అనుమతించరాదని పోలింగ్ కేంద్రం లోపల ప్రచారానికి అనుమతి లేదు పోలింగ్ కేంద్రాల చుట్టుప్రక్కల లౌడ్ స్పీకర్ ల తో రాజకీయ పాటలు వంటివి నిషేధం అని పోలీసు సిబ్బంది ఎవరు కూడా తమ డ్యూటీ పాయింట్లను ఎట్టి పరిస్థితిలో వదిలి వెళ్ళకూడదని  తెలియజేస్తూ పోలీస్ అనే వ్యక్తి సమస్యను తీర్చేవిధంగా ఉండాలి కానీ సమస్యగా మారకూడదని ప్రతి ఒక్క పోలీస్ ఎన్నికల నియమావళికి కట్టుబడ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి రవీందర్ డిఎస్పి రవికుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ సీఐ ములుగు రంజిత్ కుమార్, సిఐ కమ్యూనికేషన్స్ రోహిత్, ఎస్ఐ రామకృష్ణ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కవితను భారీ మెజార్టీతో గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



కేసముద్రం, మే 11 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ బారాస ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో బారాస శ్రేణులతో కలిసి ఇంటింట విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించి కారు గుర్తుపై ఓటు వేసి కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలబోయిన సారయ్య, సంకు శ్రీనివాస్ రెడ్డి, మధు, బండారు గోపి, సత్యనారాయణ, శంకర్, కుమార్, రవితో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



ఆత్మకూర్ మే 11, (సూర్య న్యూస్ ): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎండి. గఫూర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సమక్షంలో కటాక్షపూర్ గ్రామం నుండి గఫూర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయని గఫూర్ తెలిపారు. చేరిన వారిలో బత్తిని భగవన్ ,పూజారి రాజేష్, సుమన్, మహేష్, మంచిక యుగేందర్, నవీన్, రాజన్న పెరుమాళ్ళ మొగిలి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ చైర్మన్ బీరం సుధాకర్ రెడ్డి, బూర్గం స్వామి, శ్రీనివాస్, శ్రీధర్ సునీల్, మనోజ్, రాజు ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధి బీజేపీకే సాధ్యం

### బిజెపి మండల అధ్యక్షుడు బండం మల్లారెడ్డి



కాటారం, మే 11, మేజర్ సూర్య న్యూస్: దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చెందా లంటే బిజెపి తోనే సాధ్యమని బీజేపీ కాటారం మండలం అధ్యక్షులు బండం మల్లారెడ్డి అన్నారు. శనివారం సందర్భం గా మల్లారెడ్డి మాట్లాడుతూ వికాసిత్ భారత నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్యారంటీలకు ముందుకు వెళుతున్నారు. ఉగ్రవాదం, దేశ రక్షణ, అంతర్గత భద్రతకు బిజెపి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. దేశంలో పేద ప్రజలకు సొంతిం టీం కల నెరవేర్చడానికి మూడు కోట్ల ఇండ్లు నిర్మించినట్లు తెలిపారు. దేశ ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, సొంతిల్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చే గ్యారెంటీలు అన్నారు. దేశంలో ప్రతి యువకుడు ప్రధాని నరేంద్ర మోడీ వైపే ఉన్నారని పేర్కొన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ముచ్చటగా మూడోసారి దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టుకున్నారని తెలిపారు.

## మోసపూరిత గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్‌కు ఓటుతోనే బుద్ధిచెప్పాలి

### బోజ్జన్నపేట బీఆర్ఎస్ కార్యకర్తలు

నర్సింహులపేట మే 11 సూర్య మేజర్ న్యూస్. మోసపూరిత గ్యారంటీలతో అధికారంలోకి  వచ్చిన కాంగ్రెస్ కు ఓటుతోనే బుద్ధి చెప్పాలి.బొజ్జన్న పేట బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు. కవితమ్మ గెలుపు కొరకై గ్రామంలో గడపగడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క అమలు చేయలేదని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరిని గమనిస్తున్నారని వారు అన్నారు. ఓటు అనే ఆయుధం తోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. అమలు కానీ సాధ్యపడని హామీలతో గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కుతో బుద్ధి చెప్పాలని అదేవిధంగా మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితమ్మను అధిక మెజార్టీతో గెలిపించుకొని మానుకోట నుంచి బహుమతిగా ఇవ్వాలి  గ్రామ ప్రజలు కోరారు. అలాగే భీమ్లా తండాలో కవితమ్మ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్న అవి వారికి అందాలన్న కేసీఆర్ సారథ్యంలో ని బీఆర్ఎస్ తోనే సాధ్యం అని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సుతారి వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రాంపెల్లి రమేష్, ఎంపీటీసీ అనిల్, చింతమల్ల యాకన్న,పీరినాకి వెంకన్న,నలమాసరాజు, కురంది వెంకన్న, మెరుగు యాకన్న, బానోత్ వీరన్న, సీతారాములు, జాగటి రామ్మూర్తి,మెరుగుయాకన్న, టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## తల్లి గెలుపు కోసం తనయురాలి ప్రచారం

### బారాస గెలుపు ప్రజల బతుకు నిలబెడుతుంది
### ఎంపీ అభ్యర్థి కవిత కుమార్తె మహతి
### గెలుపు కోసం గడపగడపను తడుతున్నమాలోతు మహతి

నెల్లికుదురుమే 11 మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నకోద్ది గెలుపు కోసంఎంపీ అభ్యర్థులు పోటీ పడుతున్న విషయం అందరికీ తెలుసిందె,మహబూబాబాద్ నియోజకవర్గంలోబారాస ఎంపీ అభ్యర్థిమాలోతు కవితఅత్యధిక మెజారిటీతో గెలుపొందాలనికవిత తనయురాలు మాలోతు మహతి శనివారం ఎర్రబెల్లి గూడెం,మేచరాజుపల్లిగ్రామాలలోఎంపీపీ ఎర్రబెల్లి మాధవితో కలిసిమాలోతు కవిత తనయురాలు మహతి, తనయుడునయన్ బాబుగడపగడపకు వెళ్లి బారాస గెలుపేప్రజల బతుకు నిలబడేలా చేస్తుందనిభరోసా కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బారాస గతతొమ్మిదేళ్ల పాలనలో ప్రతి ఇంటికిఏదో ఒక విధంగా సహాయ పడిందని,అనేక సంక్షేమ పథకాలతో కష్టాలలో భాగమైందని అన్నారు .అటువంటికుటుంబ పార్టీనివదులుకోవద్ద ని ఎంపీ అభ్యర్థిఅయిన మా అమ్మకుమరొకసారి ఓటు వేసి గెలిపించిఅభివృద్ధిని పెంచుకోవాలని కోరారు.ఆమె వెంటబిఆర్ఎస్ మండల అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ యసం రమేష్,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులుబత్తిని అనిల్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ దేవేందర్ రావు,మాజీ సర్పంచ్ నల్లని నవీన్ రావు,గ్రామ శాఖ అధ్యక్షులు విజయ్,పిఎసిఎస్ డైరెక్టర్లు కోటగిరి రమేష్,కొయ్యేది వెంకన్న, సోషల్ మీడియా ఇన్చార్జి బొమ్మెర అనిల్,గండు రాజు, వెంకట్రాములు,తదితరులు ఉన్నారు.



# 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు చూపెట్టి ఓటు వేయవచ్చు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ములుగు, సూర్యప్రతినిధి మే 11 (మేజర్ న్యూస్): ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపెట్టి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్.పి.ఆర్. కింద ఆర్జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్ యులు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యుడిఐడి) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చని తెలిపారు. అర్హులైన ఓటర్ లు తమ ఓటు హక్కును ఎన్ని పనులు ఉన్నా పోలింగ్ రోజు ఏప్రిల్ 13న సమయం కేటాయించి తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఆ ప్రకటనలో



తెలిపారు.

# కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షునిగా ఆదిమల్ల చింతల్



స్టేషన్ ఘనపూర్, మే11,మేజర్ న్యూస్(సూర్య): టీపీసీసీ కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ స్టేట్ ప్రెసిడెంట్ తాళ్ల శ్రావణ్ కుమార్ స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి చెందిన తెలంగాణ సినిమా మీడియా బాడీబిల్డర్స్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆదిమల్ల చింతల్ ను కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ స్టేషన్ గణపురం నియోజకవర్గ అధ్యక్షునిగా నియమించారు.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నియామక పత్రాన్ని చింతల్ కు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా చింతల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకోసం గల్లీ గల్లిన,ఇంటింటి ప్రచారం చేస్తామన్నారు.ఈ నెల 13 జరగబోయే ఎన్నికలలో డాక్టర్ కడియం కావ్యకును రెండు లక్షల మెజారిటీతో గెలిపించుకొని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా అందజేస్తామన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ పదవి రావడానికి సహకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరకు, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, తాళ్ల శ్రావణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం మాజీ ఎంపీటీసీ రహీం ప్రచారం

పెద్ద వంగర 11సూర్య మేజర్ న్యూస్: చిట్యాల గ్రామంలో 50 మంది బిజెపిలో చేరికలు ఆరూరి రమేష్ గెలుపు కోసం చిట్యాల గ్రామంలో రామ్మోహన్ రెడ్డి మరియు మోర్చా బిజెపి అధ్యక్షుడు ముఖేష్ ఆధ్వర్యంలో చిట్యాల గ్రామం నుండి సుమారు 50 మంది బిజెపి పార్టీలో భారతీయ జనతా పార్టీలో చేరినారు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశెట్టి వెంకట్ నారాయణ శంకర్ మరియు సుధాకర్ వడ్డకొత్తపల్లి ఎంపిటిసి జిల్లా కార్యదర్శి సాయిని ఝాన్సీ రవి మరియు గ్రామ బూత్ కన్వీనర్లు అన్వేష్ పవన్ కేంద్రంలో బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఈరోజు చిట్యాల గ్రామంలో భారీగా చేరికలు అయినాయి ప్రజలు కోరుకుంటున్న ప్రభుత్వం





బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం సీట్లు దక్కవని బిజెపి మీద కుల మతాల చిచ్చు పెడుతున్నారని రామ్మోహన్ రెడ్డి అన్నారు బిజెపి పార్టీ అన్నది దేశంలోనే అన్ని సబ్బండ వర్గాలకు పార్టీ కార్యక్రమాలకు ముందుకు తీసుకెళుతుంది మరియు గత నాలుగు సంవత్సరాల నుంచి నిరుపేద కుటుంబాలకు ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తుందని ఆర్ అండ్ బి రోడ్లు నేషనల్ హైవేలు చేసింది మొత్తం భారతీయ జనతా పార్టీ అని వాపోయారు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్నందున ఈసారి కూడా మోడీ ప్రభుత్వమే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము పాల్గొన్నారు

# మతోన్మాద బిజెపిని ఓడించాలి



## బలరాం నాయక్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**అశోకనగర్ ఉపాధి హామీ కూలీలతో**

**నర్సంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కన్వీనర్**

**తక్కలపల్లి రవీందర్ రావు**

ఖానాపూర్ మే 11, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలం అశోక్ నగర్ లో శనివారం రోజున నర్సంపేట ఎమ్మెల్యే ప్రియతమ నాయకులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డిసిసి అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అశోకనగర్ గ్రామంలో దసము ద్రం చెరువులోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి మహబూబాబాద్ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటువేస్తే ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీస వేతనం 400 ఇస్తారని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

మహబూబాబాద్, టౌన్, మే11, మేజర్ న్యూస్ (సూర్య): మతోన్మాద బిజెపిని ఓడించి దేశాన్ని రక్షించండి అదేవిధంగా లౌకిక శక్తుల్ని గెలిపించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు మేరకు మహబూబాబాద్ టౌన్ సెంటర్లో ఇండియా కూటమి బలపరుస్తున్న మహబూబాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాడు ఇంటింటి ప్రచారం భాగంగా మెయిన్ రోడ్ లో బస్టాండ్ నుండి వ్యవసాయ మార్కెట్ వరకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సాదుల శ్రీనివాస్. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు కేంద్రంలో రాష్ట్రంలో అధికారం చలాయించిన బిజెపి టిఆర్ఎస్ 90% జనాభా ఉన్న బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా సామాజికంగా అణిచివేయడం జరిగిందని విమర్శించారు కేంద్రంలో మోడీ పాలనలో లౌకిక తత్వం ఆర్థిక స్వలంబన ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం ఫెడరలిజం దెబ్బతిని దేశంలో ప్రజాస్వామ్య విలువలు మంట కలిసి నిరంకుశత్వం పెరిగిపోయిందన్నారు. బిజెపి మూడవసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తామని రాజ్యాంగాన్ని మార్చేస్తామని బిజెపి పెద్దపెద్ద నాయకులు బహిరంగ సభలో చెప్పడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి ఈ పది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు.

దేశ సంపదను ఆదాని అంబానీ లకు మోడీ కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో కోట్లాదిమంది నిరుద్యోగులు పెరిగిపోయారని అన్నారు. రైతులు విద్యార్థులు ఉద్యోగులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రక్షించబడాలంటే మూడవసారి బిజెపి అధికారంలోకి రాకూడదని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, కుర్ర మహేష్, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, యమగాని వెంకన్న, బానోతు వెంకన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్, మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించడం కోసం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

## ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, టౌన్, మే11, మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ తెలియజేసారు.ఇందులో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని టౌన్ పోలీస్ స్టేషన్ నుండి వి.ఎన్.ఆర్ గార్డెన్ వరకు పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పారా మిలిటరీ బలగాలతో కలిసి పట్టణంలోని నెహ్రూ సెంటర్, అండర్ బ్రిడ్జి, స్టేషన్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్,మరియు బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ మీదిగా ఈ ఫ్లాగ్ మార్చ్ సాగింది. అనంతరం మహబూబాబాద్ విఎన్ఆర్ గార్డెన్స్ లో పోలీస్ సిబ్బంది బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ పండరి చేతన్ మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు, సీసీఎస్ డిఎస్పీ మోహన్, ఎస్బి సీఐ బాలాజీ వరప్రసాద్, మహబూబాబాద్ సబ్ డివిజన్ అధికారులు సీఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహిస్తారని తెలియజేశారు. ఓటు హక్కును వినియోగించుకునేం దుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు.









# కాంగ్రెస్‌కే బీసీల సంపూర్ణ మద్ధతు

### కులగణనతో నే రిజర్వేషన్ల పెంపు సాధ్యం

### బిజెపి, బారాసలకు ఓట్లు అడిగే నైతిక అర్హత లేదు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్



హనమకొండ, మే11 (మేజర్ న్యూస్): దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని, బీసీలను నట్టేట ముంచిన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ అన్నారు. శనివారం హనుమకొండలో రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కులగణన జరగడమే ద్వార బీసీల రిజర్వేషన్ పెంపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అందుకే లోక సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు తెలపినట్లు చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం బీసీ కులగణ న చేపడతా అని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. పదేళ్లుగా దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం బీసీలను అన్ని రంగాలలో మోసం చేసిందని దుయ్యబట్టారు. కేంద్రంలో మోడీ బీసీ మంత్రిత్వ శాఖ, బీసీల కులగణన ఏర్పాటు చేయకపోవడంసిగ్గుచేటని విమర్శించారు. రాజకీయాల పార్టీల అతీతంగా బీసీలందరూ మే 13నజరుగనున్నఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల చేతి గుర్తుకు ఓటు వేసి వారి మెయాడితో గెలిపించి మన హక్కులను సాధించుకుందామని రవికృష్ణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యండి



కాటారం, మే 11, మేజర్ సూర్య న్యూస్: కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండ్రాత్ పల్లి, గంగాపురి, మల్లారం గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

కన్నాయిగూడెం, మే 11(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన సునార్కని ప్రేమ్ కుమార్ తండ్రి రంగు సునార్కని అంకుల్ 70 అనారోగ్య కారణాలతో కారణాలతో మరణించారు.శనివారం రోజు హరి కుటుంబ సభ్యులకు ఓదార్చి ఆయన పెద్దకర్మ కోసం వారి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యం వంటి సరుకులు బుట్టాయిగూడెం మాజీ సర్పంచ్ చేతుల మీదుగా అందించడం జరిగింది. అనంతరం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.బుట్టాయిగూడెం మాజీ సర్పంచ్ కావేరి పద్మ చిన్ని కృష్ణ మాట్లాడుతూ బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో అనారోగ్య కారణాల వలన ఎవరైనా చనిపాయి ఉంటే పార్టీలకతీతంగా 50కేజీల సన్న బియ్యం వంటి సరుకులు ఇస్తున్నామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మావూరి వెంకటయ్య,కావిరి పోలయ్య, సునార్కాని సుర్యరావు, జనగాం సమ్మయ్య,కావేరి సమ్మయ్క, కావేరి నర్సింగరావు, జనగాం ఆనంద్,కావేరి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యం

### కడియం కావ్య గెలుపు ఖాయం

### పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్



ఆత్మకూరు మే 11,( సూర్య న్యూస్) : దేశ అభివృద్ధి పదంలో నడవాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కేవలం నాలుగు నెలల్లోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆకట్టుకున్నదని ఇదే విధంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురాబోతుందని దీంతో అన్ని వర్గాల ప్రజలకు మేలుకు జరగబోతుందని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసమై గత కొన్ని రోజులుగా మండలంలో రాత్రనక పగలనక ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని దీంతో కడియం కావ్య గెలుపు ఖాయం అయిందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తిరుమలగిరి గ్రామంలో ఇంటింటి ,తిరుమలగిరి మాజీ సర్పంచ్ బూర రాజెందర్ దేవేంద్ర ఆధ్వర్యంలో ఇంటింటి బొట్టు కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మోరె నగేష్,ఉప.సర్పంచ్ గడ్డి రమా కుమార్, మిరియాల కుమార్,గురిజాల అరవింద్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బూర దేవిక, మహిళా ప్రధాన కార్యదర్శి మోరె సరిత,మోరె లావణ్య,తొగరు హైమ,తొగరు సునిత,కాట్రేవుల హైమ, బూర లావణ్య,రాజబోయిన స్వరూప,మంతుర్తి లక్ష్మీ ,కాట్రేవుల రమ్య తదితరులు పాల్గొన్నారు .

### కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

### డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్



నెల్లికుదురుమే 11 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే మడవతిప్పకుండా పనిచేసే పార్టీకాంగ్రెస్ పార్టీ అనిడిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారంమండల కేంద్రంతో పాటు రత్తి రామ్ తండా జామ్లతండాలో గ్రామ శాఖ అధ్యక్షులురత్నపురం యాకయ్య, డిసిసి అధ్యక్షులుగుగులోతుబాలాజీ నాయక్ లఆధ్వర్యం లో గ్రామాలలోభారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఇంటింటికి గడప గడపకు వెళ్లి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూబిజెపి అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు.అదేవిధంగా ఉద్యోగాలు ఇస్తామని కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను మోసం చేసిందని, నిరుపేదల కోసం ఆలోచించే ప్రభుత్వంకాంగ్రెస్సేనని .కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ అని,మోడీ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందనిబలరాం నాయకులుభారీ మెజార్టీతో గెలిపించిరాహుల్ గాంధీ ప్రధాని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ కుమా సంపూర్ణ మద్దతు

### జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి ఖాసీం



గూడూరు మే 11 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు మా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఆయన గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాసీం బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్క లక్ష్మణ్ రావు లు తమ అనుచర గణంతో సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని అన్నారు శనివారం మండల కేంద్రంలోని ఖాసిం స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా సంపూర్ణ మద్దతు బలరాం నాయక్ కు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ హయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధితోపాటు నిరుపేదలకు రైతులకు నిరుద్యోగులకు మేలు జరుగుతుందని గతంలో బలరాం నాయక్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో చాలా అభివృద్ధి జరిగిందని ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో బలరాం నాయక్ భారీ మెయిల్ మెజార్టీతో గెలుస్తారని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఊట్ల,శ్రీ హనుమాన్ తండా, మట్టేవాడ, చిన్నల్లాపూర్ మాజీ సర్పంచ్ లతో పాటు సొసైటీ డైరెక్టర్ యాకుబ్ పాషా ,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



గణపురం మే 11 మేజర్ న్యూస్ సూర్య:మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుప్పాల దీపక్ పటేల్₹తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుద్దుకూరి వెంకన్న లు శనివారం₹ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు₹సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య₹ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వీరి వెంట ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా, గణపురం మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్₹ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట మే 11 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన చెరుకు కొమ్మాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిఆర్ఎస్ మండల నాయకులు అమ్మ రాజేష్₹ 50 కిలోల బియ్యం బిఆర్ఎస్ నాయకులు రూ. 3 వేల ఆర్థిక సహాయం మృతుడి కుమారుడు చెరుకు లింగస్వామికి అందిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బానోతు పత్తినాయక్, మాజీ జడ్పీటీసీ బుర్రి తిరుపతి, మండల బాద్యులు బాల్నె వెంకన్న, సొసైటీ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీ కడారి సునీతసాయిలు, గ్రామ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, ముస్కు ఐలయ్య, పల్లకొండ తిరుపతి, మంగళగిరి సదయ్య, మొగులోజు నాగన్న, గుండెబోయిన రమేష్, గోవిందు సంపత్, ఆకులపెల్లి బిక్షపతి, సిద్దన రమేష్, పోతు వీరన్న, రవి కుమార్, మహేష్, మురహరి వంశీకృష్ణ, అమ్మ రవి, కంకల రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# కారు గుర్తుకు ఓటేసి కవితని గెలిపించండి

### మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి దామోదర్



వెంకటాపురం నూగూరు మే 11 మేజర్ న్యూస్ (సూర్య ) కారు గుర్తుకు ఓటు వేసి కవితని గెలిపించాలని మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి దామోదర్ అన్నారు ఎంపీ ఎలక్షన్ల నేపథ్యంలో మండల బారాస నాయకులతో కలిసి శనివారంమండలంలోని కె ఆర్ పురం గ్రామపంచాయతీ రాసపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాలెం ప్రాజెక్టు వద్దపనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి బారాస ఎంపి అభ్యర్థి మాలోతు కవితని కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షురాలు పూనేం శ్రీదేవి, రాసపల్లి మాజీ సర్పంచ్ సొర్లం సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాగర మూర్తి యాదవ్, జక్కుల సమ్మయ్య , సత్యేంద్ర, మల్లయ్య, పోతురాజు, రమేష్, నాగేంద్రబాబు, ప్రశాంత్, నాగేశ్వరరావురెడ్డి, దినేష్, మల్లికార్జున్, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్



స్టేషన్ ఘనపూర్,మే11,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జనగామ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ భాషా శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల పోలింగ్ నందు వినియోగించుటకు సిద్ధం చేసిన ఈవీఎంలు, ఎన్నికలకు కేటాయింపబడిన సిబ్బందిని నేడు ఆదివారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి వారికి కేటాయింపబడిన పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

పోలింగ్ విధులు నిర్వర్తించుటకు కేటాయింపబడిన ఎన్నికల సిబ్బంది అందరికీ మధ్యాహ్నం భోజనం త్రాగునీరు ఏర్పాటు చేయలన్నారు. వారికి కేటాయించబడిన రూట్ బస్సుల నందు వారిని ఈవీఎం లతో సహా సిద్ధం చేసి వారికి కేటాయింపబడిన పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలించే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ సిబ్బందికి సూచించారు.అదేవిదంగా ఈవీఎం మిషన్ రూట్ బస్సులలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాల వరకు తరలించు బాధ్యత సెక్టోరియల్ అధికారుల మీదే ఉంటుందన్నారు. అంతే కాకుండా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ రేపు అనగా ది వి నేటి రాత్రి భోజన, పోలింగ్ రోజు సోమవారం సిబ్బంది అందరికీ ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం, తాగునీరు,ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డి ఎస్ వెంకన్న , ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వల్లెం సుహాసిని, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తాసిల్దార్, విజయ్ కుమార్,ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ కుమార్, ఆర్ఐ రవీందర్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి నా బాధ్యత

హనుమకొండ సూర్య ప్రతినిధి, మే 11, మేజర్ న్యూస్ : వరంగల్ అభివృద్ధి నా బాధ్యత అని వరంగల్ ఎంపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం కావ్య మాట్లాడుతూ బిజేపి పాలనలో దేశం ప్రమాదంలో పడిందన్నారు. మోడీ నియంత పాలనను అడ్డుకోకపోతే భవిష్యత్ అంధకారమే అని అన్నారు. గడిచిన పదేళ్ల బిజేపి పాలనలో పేదలు పేదలుగా ధనవంతులు మరింత ధనవంతులు గా మారారని చెప్పారు. అందుకే సమ సమాజ స్థాపనకై కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఉద్యమాల గడ్డ పోరాటాల ఖిల్లా ను అభివృద్ధి చేయడమే నా ధ్యేయమన్నారు. వరంగల్ నగరంలో అండర్ డ్రైనేజి తో పాటు వరంగల్ లో ఎయిర్ పోర్ట్ ను, ఐటి పార్కులు, స్మార్ట్ సిటి, హెరిటేజ్ సిటిగా , మెగా టెక్స్ టైల్స్ పార్క్ ను అభివృద్ధి చేస్తానని తెలిపారు. దేశం ప్రశాంతంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలన్నారు. సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మే 11 మేజర్ న్యూస్: ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే అన్నారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని భూపాలపల్లి నియోజక వర్గంలో ఎన్నికల విధులు నిర్వర్తించనున్న జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ బిఎస్ఎఫ్, కేంద్ర బలగాలు, పారెస్ట్, , టి ఎస్ ఎస్ పిశిక్షణ కానిస్టేబుళ్లకు జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్లో శనివారం ఎస్పి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు పోలింగ్ స్టేషన్ ల వద్ద నిర్వర్తించాల్సిన విధులు, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై ఎస్పి వివరించారు. పోలీసు అధికారులు సిబ్బందికి ఏదైనా సందేహాలు ఉంటే పై అధికారుల వద్ద తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల సంఘం నిర్ణయించిన






సమయం ప్రకారం ఈనెల 13న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుందని ఎస్పి కిరణ్ ఖరే గారు పేర్కొన్నారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలను 100 మీటర్ల పరిధిలో గుమిగూడకుండ చూడాలని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి ఓటరు స్లిప్పులు, జిల్లా ఎన్నికల అధికారి అనుమతి పొందిన ఐడి కార్డులు ఉన్న వారిని మాత్రమే అనుమతించాలన్నారు. ఎండ తీవ్రత నేపద్యంలో ఓ.ఆర్.ఎస్ మంచినీటిని ఎక్కువగా తాగుతూ పోలీసు, వివిధ విభాగాల ఎన్నికల సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలు, మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాల వద్ద అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని ఎస్పి పేర్కొన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీయంలను స్ట్రాంగ్ రూముల వరకు పోలీసులు తరలించాలని ఎస్పి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ బాబు, బి ఎస్ ఎఫ్ అసిస్టెంట్ కమాన్డెంట్ అజయ్, భూపాలపల్లి, చిట్యాల సిఐ లు నరేష్ కుమార్, మల్లేష్, ఎలక్షన్ సెల్ ఇన్చార్జి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ బి ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం,, భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

## బిజెపి పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు

## హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ కు గుణపాఠం చెప్పండి

## డీసీసీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి

## అమీనాపురంలో భారీ ర్యాలీ

## అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



కేసముద్రం, మే 11 ,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అన్నారు. శనివారం కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో మహబూబా బాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపే ధ్యేయంగా వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి అమీనాపురం పాఠశాల వరకు 500 మందితో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ను ఏ విధంగా అయితే గెలిపించినారో అదేవిధంగా బలరాం నాయక్ ను కూడా గెలిపించినట్లయితే ఎమ్మెల్యే ,ఎంపీ నిధులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆగస్టు 15 లోపు రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేయడం జరుగుతుందని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు వచ్చే విధంగా రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని అయినట్లయితే పేద మహిళలకు సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు, చదువుకునే విద్యార్థులకు సంవత్సరా నికి ఒక లక్ష రూపాయలు వారి అకౌంట్లో వేసే విధంగా రూపకల్పన చేయడం జరిగిందని,స్వామినాథన్ కమిషన్ ఆధారంగా రైతులకు పండించిన పంటలకు మద్దతు ధర వచ్చే విధంగా చట్టాన్ని చేయడం జరుగుతుందని, పేదలందరికీ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్లు నిర్మించుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు హామీలలో ఐదు హామీలను మూడు నెలల లో నిలబెట్టుకోవడం జరిగిందని, బిజెపి పార్టీకి ఓటు వేస్తే రిజర్వేషన్లు తీసివేసే కుట్ర చేస్తుందని, రైతు వ్యతిరేకిగా నల్ల చట్టాలు తీసిన బిజెపి పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు కూడా అమలు చేయనటువంటి నాయకులు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ మూడు నెలల పరిపాలన లోపలనే హామీలు నిలబెట్టుకోవడం లేదని అనడం సిగ్గుచేటు అన్నారు. ఒక లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేనటు వంటి మీరు అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని చెప్పి ఇవ్వనటువంటి మీరు, బీసీ బందు దళిత బంధు అర్హులకు కాకుండా మీ తాబేదారులకు ఇచ్చి నిజమైన లబ్ధిదారులకు పేదలను పక్కన పెట్టిన ఘన చరిత్ర కలిగిన మీరు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలందరూ మరొక్కసారి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేయాలని సవినంగా కోరుతున్నట్లు భరత్ చందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి చొరవతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో మందుల కృష్ణమూర్తి అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు,వేల్పుగొండ ఏలియా అంబేద్కర్ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సోమారపు శ్రీరాములు అంబేద్కర్ సంఘం మండల అధికార ప్రతినిధి, కళ్లెం సారంగ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కొనకటి వెంకటరెడ్డి బిఆర్ ఎస్ నాయకులు, హనుమంతరావు నగర్ కాలనీ నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,స్థానిక ఎంపీటీసీ అంబటి లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బానోత్ బద్రు నాయక్, మహమ్మద్ అయుబ్ ఖాన్,గ్రామ శాఖ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, లింగాల నేతాజీ,జన్ను కటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి, డాక్టర్ యు ఏకాంతం, కొనకటి మహేందర్ రెడ్డి, తరాల వీరేష్, ప్రభురాణి, ఆరిద్రపు కుమార్, లాకావ త్ మంగమ్మ బాలు, కుమ్మగిరి మంజుల,భోగం రమాదేవి, సప్పిడి గుట్ట తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోతు రవి నాయక్ తుపాను పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# గీసు'కొండా'లో కాంగ్రెస్ బలోపేతం

## రడం భరత్ ఆధ్వర్యంలో

## 40 కుటుంబాలు కాంగ్రేస్‌లో చేరిక

గీసుగొండ:మే11మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన 40 కుటుంబాలు కొండా దంపతుల ఆదేశాల మేరకు జిల్లా నాయకుడు రడం భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం వరంగల్ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీలో చేరిన వారిలో ఊకల్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కొత్తగట్టు కోటి, పసుల సంపత్,మందబాబు,తిగారపు నరసిగం, లచ్చయ్య, నీలగిరి, వెంకటే శ్వర్లు రాములు,నరసయ్య, కుమారస్వామి ,యాకయ్య, పోశాలు, సురేష్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు భరత్ మాట్లాడు తూ మండలంలో కాంగ్రెస్ లో వర్గాలు ఏర్పాటు చేసి కార్యకర్తల మనసుల్లో ఒక అభద్రతభా వాన్ని కల్పించి కాంగ్రెస్ ఓటర్లకు ఇబ్బంది కలిగే విధంగా కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు.మతోన్మాద ప్రేరేపిస్తూ తమ స్వలాభం కోసం ప్రజలలో కులమత బేధాలు ఏర్పాటు చేసి ఓట్లు చీల్చి గెలుపొందాలని బిజెపి పార్టీ ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.బిజెపికి ఓటు వేస్తే మత రాజకీయాన్ని ప్రోత్సహించినట్టే అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లు వీరారావు బిక్షపతి సర్పంచులు మాజీ సర్పంచులు అశోక్ ,భోగి శీను, ోకల్ గ్రామ పార్టీ ఉప అధ్యక్షుడు కార్తీక్ కంబాల రాజు,పేర్ల.శ్రవణ్ , వీరన్న,భుజంగ రావు, బాలరాజు, రంజిత్,రాజు, ప్రవీణ్,సతీష్,మహేష్,రవి,అనిల్,నాగరాజు,ప్రశాంత్, శ్రీ ధర్, చిరంజీవి, శివ, విటల్, కార్తిక్,వినయ్, దేవ. నాగరాజు, మహేష్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

## కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట మే 11 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని జల్లి, అక్కల్ చెడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. జల్లి గ్రామ మాజీ వార్డు సభ్యుడు మంద బిక్షపతి, గరిగె రామ్మూర్తి, దొంతరబోయిన నాగమల్లు, చీకటి రాజశేఖర్, రాజేష్, నాసం నవీన్, తుమ్మేటి మధు, దేశెట్టి శ్రీను, రాజు, అక్కల్ చెడ గ్రామానికి చెందిన భూక్య రాజేందర్ తో పాటు 4 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు.వీరికి నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో అంగోతు రాజు, ఇస్లావత్ దంజ్య, రాంజలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, అంబాల రవి, శ్రీను, జక్క వెంకన్న, ప్రవీణ్, ఇరుకుల శీను, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాదావత్ బాలు, పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, బాధవత్ వీరు, బాదావత్ పెద్ద వీరు, భూక్య సురేష్, పెద్దమ్మల రాజేందర్, భూక్య రవి, ముత్యం భద్రయ్యలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని



## కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించిన

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట మే 11 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనతో పాటు బిఆర్ఎస్ నాయకులు మట్ట రాజు, బగ్గి రమేష్, జాటోతు రవి, జన్ను యాకయ్య, గడ్డం శేఖర్, గడ్డం సిద్దు, జన్ను పద్మ, మైదం దూడమ్మ, అరుగురి శ్యామల, అర్జి రాజులతో పాటు మరికొందరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, చెన్నారావుపేట మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఎన్ఎస్ యుఐ వరంగల్ జిల్లా అధ్యక్షులు బోడ శ్రీకాంత్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు ఇస్లావత్ గోపి, మజ్జిగ రాంబాబు, ఎడ్ల నారాయణ రెడ్డి, గ్రామ నాయకులు అనుముల శ్రీధర్ రెడ్డి, భూమాని మాధవరావు, మట్ట బిక్షపతి, కావటి కోటేశ్వర్, కోరె బాబు, అనిల్, తోకల కిషన్ రెడ్డి, జెట్టి రాంచాందర్, సందీప్, రాజ్ కుమార్, జన్ను నర్సయ్య, అరుగురి రవి, తిక్క రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తొర్రూర్ మండలంలో విస్తృత ప్రచారం



## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీ శంకర్ కాంగ్రెస్‌లో చేరిక

### పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో

తొర్రూర్ మే 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ ఆర్యవైశ్య పట్టణ సంఘం వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల. అనిల్ కుమార్, తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్, తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారస్తులు అందరూ కలిసి తొర్రూర్ ఎల్ వై.ఆర్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కడియం కావ్య గెలుపు కొరకు వ్యాపారస్తుల మద్దతు కోరిన పాలకుర్తి నియోజకవర్గం మామిడాల యశస్విని రెడ్డి, ఏర్పాటు చేసిన సమావేశానికి తొర్రూర్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమిటీ, మాజీ అధ్యక్షులు, వ్యాపారస్తులు, తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు. గౌరీ శంకర్, కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని. తొర్రూర్ వ్యాపారస్తులను కోరనైనది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు చాంబార్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ మే 11 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ మండలంలోని నాంచార్ మడూర్ ,వెలికట్ట టి.కే. తండా, భోజ్యా తండా, ,పెద్ద మాంగ్యా,, గ్రామాలలో ఊరూరా తిరుగుతూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను కోరుతున్నారు. మీకు కష్టం వచ్చినప్పుడు కన్నీరు తుడిచే కుటుంబ సభ్యురాలు నయానని ఆపదలో ఉంటే మీ వెంట , నిలబడి ధైర్యం చెప్పే ఆడబిడ్డ నా అయ్యాను. అవసరం వచ్చినప్పుడు ఆసరాగా ధైర్యం అయ్యాను. మొత్తంగా ఈ ఎనిమిది నెలలు మీ మనిషిగా మీతోనే ఉన్నాను మీ వెంటే ఉన్నాను. పది సంవత్సరములు పరిపాలించిన టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఏ విధంగా పరిపాలించాయో మీకు తెలుసు పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయండి. డాక్టర్ కడియం కావ్యం అత్యధిక మాయచేత గెలిపించండి సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తోరూర్ మండలాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది ఆదర్శంగా తీర్చిదిద్దే బాధ్యత నాది చేతి గుర్తుకు ఓటు వేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు సీనియర్



నాయకులు మహిళా నాయకులు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బలగాల కవాతు

గీసుగొండ మే11 మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బిఎస్ఎఫ్ కేంద్రబలగాలతో గీసుగొండ





మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలైన మొగిలిచర్ల, ధర్మారం గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు.కార్యక్రమంలో గీసుగొండ సీఐ పవన్ కుమార్,ఎస్సైలు వెంకన్న, జానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ బిజెపి పార్టీని కూల్చేందుకు మరోసారి హస్తం గుర్తుకు ఓటేద్దాం

## చేతి గుర్తు కి ఓటు వేద్దాం.. సమగ్ర అభివృద్ధి సాధిద్దాం

### గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్

టేకుమట్ల మే 11 మేజర్ న్యూస్ సూర్య : భారతదేశాన్ని పాలిస్తున్న మత తత్వ పార్టీ అయిన బిజెపిని ఓడించేందుకు మరోసారి హస్తం గుర్తుకు ఓటేద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేద్దాం దేశంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిని సాధిద్దామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు అయిన శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పార్టీ మండల నాయకులు కూర వెంకట రాజిరెడ్డి ఆధ్వర్యంలో వెల్లంపల్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూ ,రాష్ట్రంలో జరిగిన అవినీతిని అంతముందించేందుకు చేయి చేయి కలిపి చేతి గుర్తుకు ఓటు వేసి,ఒక నియంత పాలనకు చెమర గీతం పాడారని, ఇప్పుడు దేశంలో మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజా సంక్షేమాన్ని విస్వరిస్తున్న మరో మతతత్వ పార్టీని కూల్చేందుకు మరోసారి హస్తం గుర్తుకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు... ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న, చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి



కడియం కావ్య చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు సంగీ రవి,శ్రీపతి శ్రీనివాస్. మాదిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.